




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- ఒకరు :- నేను అనుకున్నట్టు **జరగడంలేదు** స్వామి...

  సద్గురు :- అనుకోవడం అనేది **అసహజ**మైనది,

  జరగడం అనేది **సహజ**మైనది.

- ఒకరు :- లైఫ్ లో ఏ **అద్భుతము** చూడలేదు స్వామి...

  సద్గురు :- లైఫ్ **లో** అద్భుతం కాదు. **లైఫే** అద్భుతం.

- ఒకరు :- 'నేను **ఆత్మను**' అనుకోమంటారా?

  లేక 'నేను **దేవుణ్ణి**' అనుకోమంటారా?

  సద్గురు :- 'నేను' అని మాత్రం **అనుకోండి** చాలు.

- ఒకరు :- దేవుణ్ణి **త్రికరణ** శుద్ధిగా ధ్యానించాలా?

  సద్గురు :- 'త్రికరణాలు' **శుద్ధంగా** ఉంటే చాలు.

  ధ్యానించవలసిన **అవసరం** ఉండదు.

  నీవే **దేవుడుగా** ఉంటావు.

- ఒకరు :- (ఫోన్ లో) నన్ను **ఆశీర్వదించండి** స్వామీ..

  సద్గురు :- నేను ఆశీర్వదించడం జరిగిన తర్వాత మీరు నాకు **ఫోన్** చేయగలిగారు.